సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 6 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 20




శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష పసుపు చామంతి పూలతో పుష్పార్చన

2లో





# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం

ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట

మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, ఏప్రిల్ 05 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ, పర్యావరణ ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ షాప్ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి లతో కలిసి మంత్రి కొండా సురేఖ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## రాములోరి కల్యాణానికి వేళాయె

# నేడు శ్రీ రామనవమి





### ముస్తాబైన ఆలయాలు

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్, శ్రీ రామ నవమి వేడుకలకు ఉమ్మడి జిల్లా ముస్తాబయ్యింది. ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీతా రాముల కల్యాణాన్ని జరిపించను న్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ప్రత్యేక పూజలు , అభిషేకాలు, అర్చనల కోసం ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాములోరి కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించ డానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలను తిలకించడానికి వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు, పూజారులు మిగతా 2లో..

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో

# సిటీ పోలీస్ యాక్ట్ అమలు

నేటి నుండి మే నెల ఆరు వరకు అమలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత సింగ్

2లో





ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్పకు 812 సంవత్సరాలు

2లో




# రాములోరి కల్యాణానికి వేళాయె

## నేడు శ్రీ రామనవమి



మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్య లో భక్తులు ఆలయా లకు రానుం డటంతో ఎలాంటి ఇ బ్బందులు తలెత్తకుం డా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయాల ముందు చలువ పందిళ్లు, షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక నీటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. శ్రీ రామనవమి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. శ్రీ రామ నవ మి ని పురస్కరించుకొని హనుమాన్ మాలలు వేసుకొవడానికి భక్తులు తరలి రానున్నారు. శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని తొమ్మది రోజుల పాటు నవ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం కల్యాణాన్ని కనుల పండువగా జరిపించడానికి ఏర్పాట్లు చేశారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి నెల రోజుల పాటు 30 సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీస్ సింగ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఉరేగింపులను నిర్వహించడం నిషేధించినట్లు తెలిపారు. ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అలాగే వృద్దులు, రోగులతో పాటు, విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు , శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్లను వినియోగించడంపై నిషేధాన్ని కోనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైన తప్పని సరిగా మైక్లను ఏర్పాటు చేయాలనుకునేవారు తప్పని సరిగా సంబంధిత ఏసిపి అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మైక్ కేవలం ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించుకోవాల్సి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో మైకులను వినియోగించరాదని చెప్పాలి. హస్పటల్స్, విద్యాలయాలకు వంద మీటర్ల పరిధిలో మైకులను ఏర్పాటు చేయరాదని, ఈ నిషేధ ఉత్తర్వులు ఏప్రిల్ 6 నుంచి మే 5 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఏవరైన ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

## రామప్పకు 812 సంవత్సరాలు

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లాలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయ ఆవరణ లోని శిలాశాసనం ప్రకారం శ్రీరామనవమి ముందు రోజున రామప్ప దేవాలయం కట్టడం పూర్తయినదని తెలుగు క్యాలెండర్ ప్రకారం నేటికి 812 సంవత్సరాలు పూర్తయినట్లుగా ఆలయ అర్చకులు, పర్యాటక గైడ్లు తెలిపారు. నేటికీ 812ఏళ్ల సంవత్సరాలు పూర్తి చేసుకున్న రామప్ప టెంపుల్ ఈసారి ప్రపంచ సుందరి అందాల పోటీలు కూడా మన తెలంగాణలో ఈ సంవత్సరం జరగడం వారందరూ కూడా రామప్పకు రావడానికి నిర్ణయించడం జరిగినది. అదేవిధంగా సేవా టూరిజం, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు రామప్ప ను ప్రమోట్ చేయడానికి కీ చైన్స్ ని రూపొందించడం జరిగింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మరియు కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు డిస్టిక్ టూరిజం ఆఫీసర్ ఎం శివాజీ సేవా టూరిజం కల్చరల్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ గార్ల ఆధ్వర్యంలో ఈ కీ చైన్స్ ని వచ్చే పర్యాటకులకు గుర్తుగా ఉండే విధంగా వీటిని రూపొందించి శనివారం రిలీజ్ చేశారు. ఇంకా రామప్పను ప్రమోట్ చేయడానికి వివిధ రకాలైన హ్యాండీక్రాప్స్ కూడా తయారు చేయడానికి కల్చరల్ సొసైటీ నిరంతరం కృషి చేస్తున్నదని ఆ సంస్థ వ్యవస్థాపన అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల విజయకుమార్ గైడ్, వెంకటేష్ గైడ్ మరియు పురావ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

మొదటి పేజీ తరువాయి..

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని అన్నారు. నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియో






గించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తానాజీ , అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



తాడ్వాయి ఏప్రిల్ 05మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని తహసీల్దార్ కార్యాలయం లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాహ సిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయో ధుడుగా సంఘ సంస్కర్త గా తన పరిపాలనలో అఖండ భారతవనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని అని అయన సేవలు మరువలేని అన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు పోరిక సునిల్ కుమార్, సాంబయ్య, శ్రీనివాస్, వినోద్,నాగరాజు,రాము, ప్రవీణ్,భవాని,రాజు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు

కాటారం, ఏప్రిల్ 05, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, అధ్యక్షులు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బాపు యాదవ్ పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధికి తీవ్రమైన కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్

మంగపేట, ఏప్రిల్ 5, సూర్య(మేజర్ న్యూస్):బలహీన వర్గాల అభివృద్ధికి తీవ్రమైన కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు. శనివారం మాజీ భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ హాజరై జగ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్, గౌరవ అధ్యక్షులు భాను చందర్, ప్రదాన కార్యదర్శి ఆదినారాయణ, మూగల చంటి , ఎడ్ల నరేష్, బిల్పాటి నరేష్, కబ్బాక లక్ష్మణ్, గద్దల సాయి, మద్దెల ప్రవీణ్, మల్యాల నరేష్, ప్రశాంత్,



కుమార్, బందు రాము, చిప్ప నరేష్, లాలెందర్, రమేష్, మహేష్, శేషు, నైనరపు రాజు, రాము, రాజు చంద్రం, నరేష్, గద్దల మురలి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే మహాతపస్వి

# శ్రీ పంచముఖ హనుమాన్



గీసుగొండ ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కోరిన కోర్కెలు తీర్చే మహా తపస్వి,మహాబలశాలి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి భక్తులతో విశేష పూజలు అందుకుంటుంది.దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద విగ్రహంగా ప్రసిద్ధిగాంచిన గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ దీక్షలు ప్రారంభమైనట్లు ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా తెలిపారు.

### హనుమాన్ మాలధారణ దీక్షలు ప్రారంభం

హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు చేపట్టే 41 రోజుల మండల దీక్షలు ఉగాది పర్వదినం నుండి ఏప్రిల్ 12 వ తేదీ వరకు,21 రోజుల అర్ధ మండల దీక్షలు ఏప్రిల్ 28వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు,11 రోజుల ఏకాదశదిన దీక్షలు మే 8వ తేదీ నుండి మే12 వ తేదీ వరకు ఉంటాయి.17 వ తేదీన మౌనవ్రతం ఉంటుంది.

**పంచ ముఖాలు..పది చేతులతో దర్శనం**

**దక్షిణ భారతదేశంలో రెండవ స్థానంలో గల ఆలయం**

**హనుమాన్ మాలధారణ దీక్షలు ప్రారంభం**

**హనుమాన్ భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**

### ఆలయ చరిత్ర

గీసుగొండ మండలంలోని కొనయమాకుల వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని 1992 సంవత్సరంలో శ్రీ సోమ వంశ సహస్రార్జున క్షత్రియ కులంలో జన్మించిన సీతా లక్ష్మణ్ సా - ధర్మపత్ని శకుంతలా భాయి దంపతులు నిర్మించారు. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో ప్రతిష్టించిన బుద్ధ విగ్రహానికి రూపకల్పన చేసిన శిల్పి గణపతి స్థపతి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మలిచారు.2007 సంవత్సరం నుండి స్వర్గీయ సీతా లక్ష్మణ్ సా కుమారులు సీతా ఆనంద్ సా ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు.ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ పంచముఖ ఆలయంలో ప్రతి మంగళవారం,శనివారం హనుమాన్ భక్తులతో విశేష పూజలు అందుకుంటుంది.్ఎంచముఖ ఆంజనేయుడి విగ్రహం ఎదురుగానే సీతా రామ లక్ష్మణ ఆలయాన్ని ఏర్పాటు చేశారు.

### దైవత్వం ఉట్టిపడేలా హనుమాన్ విగ్రహం

9 అడుగుల ఎత్తులో నల్లరాతితో మలిచిన పంచముఖ హనుమాన్ విగ్రహం చూస్తే దైవత్వం ఉట్టిపడుతుంది.భక్తులను విశేషంగా ఆకట్టుకుంటు భక్తి పారవశ్యాన్ని నింపుతుంది.ఆంజనేయ స్వామి విగ్రహానికి ఉన్న పంచముఖాలలో తూర్పున కపి ముఖం,దక్షిణం నరసింహ,పశ్చిమాన గరుడ, ఉత్తరాన వరాహ,పైభాగాన హాయగ్రీవ ముఖాల రూపంలో దర్శనమిస్తాయి. స్వామి వారికి ఉన్న పది చేతుల్లో సర్పం, పర్వతం ,డాలు,ఖడ్గం, సుందరకాండ



పుస్తకం,గదా,నాగల, మరుచెంబు,కపాలదండం,సంజీవని ఆయుధాలతో కనిపిస్తారు.దక్షిణ భారతదేశంలోనే రెండవ ఆలయంగా పంచముఖ ఆలయం ప్రసిద్ధిగాంచింది.హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దీక్షలు చేపట్టిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు .ఆలయానికి వచ్చే హనుమాన్ దీక్షా పరులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సీతా ఆనంద్ సా తెలిపారు.

### ప్రత్యేక పూజలతో దోషాలు తొలగిపోతాయి

**ఆలయ ప్రధాన అర్చకులు - జాగర్లపూడి అయ్యప్ప శర్మ**

పంచముఖ ఆలయంలోని స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని,ఎలాంటి దోషాలు ఉన్న తొలగిపోతాయని ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ తెలిపారు.ప్రతి మంగళవారం,శనివారం అనేకమంది భక్తులు అలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు,అర్చనలు చేస్తుంటారని,ఇక్కడ హనుమాన్ మాలధారణ చేసిన భక్తులు మాల విసర్జన వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగిస్తారని తెలిపారు.

### పంచముఖలో నేడు శ్రీరామ నవమి వేడుకలు

శ్రీరామ నవమి సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సీతా రాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సీతా ఆనంద్ సా తెలిపారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతా రాముల కళ్యాణం తిలకించాలని కోరారు.









## మత్స్యశాఖ డిఎఫ్ఓ కు సన్మానం



మల్హార్, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మత్స్య శాఖ డిఎఫ్ఓ వై విజయ్ కుమార్ ను తాడిచెర్ల మత్స్యశాఖ సొసైటీ సభ్యులు, కుల పెద్దలు శనివారం సన్మానించారు. ముదిరాజ్ కులస్థుల సమస్యలు, ప్రతిచెరువు కుంట ఆన్లైన్ గురించి, మరణించిన సభ్యుల పేర్లు తొలగించి, నూతన సభ్యులను చేర్చటం,మహిళా సొసైటీ సభ్యులకు రుణాలు, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. నూతనంగా వచ్చిన డిఎఫ్ఓ విజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ముదిరాజ్ కులస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల మత్స్యకారులు ఆకుల పర్వతాలు, ఆకుల స్వామి, ఆకుల నర్సింగం, గోసుకుల లక్ష్మన్, సొసైటీ చైర్మన్, సొసైటీ ఉపాధ్యక్షులు దేవర రమేష్, ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజేందర్, బోనగిరి ఓదెలు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

మల్హార్, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య :ఏఐసిసి, పిలుపు మేరకు భారత దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శనివారం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు డా.సమ్మయ్య, రాష్ట్ర మత్స్య శాఖ సెక్రెటరీ జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మి రాజు, జనరల్ సెక్రెటరీ అజ్మీర్ శివ, మాజీ సర్పంచులు జంగిడి సమ్మయ్య, జనగామ బాపు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోగరీ శంకర్, డాక్టర్ బాబు, పిల్లమారి వెంకటస్వామి, ఎక్స్ వార్డ్ మెంబర్ మెరుగు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కిన వేణి మాంతయ్య, గుర్రం రాజయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిన్నవేణి భాగ్యమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చెన్నవేని



స్వరూప, జంగ మల్లేశ్వరి, సారమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, పోగు రమేష్, వేల్పుల రవి, వేల్పుల మహేందర్, తెప్పల రజిత, మాజీ ఉపసర్పంచ్ మమత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5,మేజర్ న్యూస్ (సూర్య): భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలు పూలదండ వేసి నివాళులు అర్పించారు. బి.సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### -ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్
### -ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి

మహబూబాబాద్ జిల్లా,ఏప్రిల్ 5, ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య): చిన్నతనంలోనే అంటరాని తనాన్ని కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచం ద్రునాయక్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్౽ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు జిల్లా అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి,దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించార న్నారు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్ రికార్డు





అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు.పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతం గా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని సూచించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్
### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ



మల్హర్, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లులర్పించి మాట్లాడారు. జగ్జీవన్ రామ్ ఎస్సీ, ఎస్టీ. బిసి, మైనార్టీ వర్గాల కోసం చేసిన కృషి మరువలేనిదని, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, నారమళ్ళ రాజయ్య మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, ఇందారపు హేమంత్ మాదిగ, ఇందారపు చరణ్, ఇందారపు రాహుల్, జంగం అనిల్, ఇందారపు రోజన్, ఇందారపు హరిచంద్ర, ఎండి హితాబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభను జయప్రదం చేయాలి
### జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్

కాటారం, ఏప్రిల్ 05, మేజర్ సూర్య న్యూస్: ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఈనెల ఖమ్మం జిల్లాలో 25, 26 ,27 వ తేదీలలో వరకు జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్మరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్రంలో ఈ మహాసభలు విద్యారంగ సమస్యలపై చర్చించుకొని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అందుకోసమే ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ కార్యదర్శి శ్రావణ్, కాటారం మండల అధ్యక్షుడు సాగర్, డివిజన్ కమిటీ సభ్యులు తరుణ్ ,సాగర్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు

## శ్వేతార్క లో ఘనంగా భవాని అష్టమి పూజలు
### 51 కిలోల పసుపు, కుంకుమ తో ప్రత్యేక అభిషేకం



వరంగల్ లీగల్: ఏప్రిల్ 5: మేజర్ న్యూస్ (సూర్య తెలంగాణ గణపతి గా భాసిల్లుతున్న హనంకొండ జిల్లా కాజీపేట పట్టణ స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయములో భవాని వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చైత్ర శుద్ధ అష్టమి సందర్భంగా భవాని అష్టమి వేడుకలలో భాగంగా ఆలయంలో కొలువైన అన్నపూర్ణాదేవికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆనంద్ త్రిపాఠి, మనోజ్ త్రిపాటి, హరి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో రాధాకృష్ణ శర్మ ,సాయి కృష్ణ శర్మ నేతృత్వంలో 51 కిలోల పసుపు, కుంకుమ నీళ్లతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. అమ్మవారి అలంకరణ అనంతరం అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు, నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా శ్రీరామ నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టుగా, ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా, వేద యుక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నవరాత్రులలో భాగంగానే అమ్మవారికి భవానిఅష్టమి పూజలు నిర్వహించినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కార్యకర్తలు లక్ష్మీ శీనమ్మ, ఉమారాణి, కల్పన, భాగ్యలక్ష్మి , వారికొల్ సాయి , వెంకట సాయి తేజ ,పవన్ కుమార్, గౌతమ్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జాతి గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



**ఆయన జీవితాన్నియువత ఆదర్శంగా తీసుకోవాలి**

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం**

**ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 05 మేజర్ న్యూస్:జాతి గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితాన్నియువత ఆదర్శంగా తీసుకోవాలని జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని డా బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు.విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు.బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల



మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచ బడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జివన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత



మనందరిదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆచరణలో సామాజిక స్ఫూర్తిని నాటిన మహానాయకుడిగా గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్క భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాతిగాంచిన రామప్ప ఆలయాన్ని సందర్శించనున్న మిస్ వరల్ బృందం

**14 న మిస్ వరల్ బృందం రాక**

**ఏర్పాట్లపై అధికారుల పరిశీలన**

వెంకటాపూర్ (రామప్ప) ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్ టీం మే 14న రాబోతున్నది. మిస్ వరల్ బంధం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు శనివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. జిల్లా అధికారులతో మిస్ వరల్ బృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి, సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు. కలెక్టర్, పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు. మిస్



వరల్ పర్యటన ఏర్పాట్లు విజయవంతం కోసం మరోసారి హైదరాబాదులో స్మిత సబర్వాల్ సమక్షంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యచరణ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు





**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం**

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి



ఐనవోలు ఏప్రిల్ 05 సూర్య న్యూస్: కులరహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, దేశ మాజీ ఉప ప్రధాని 'బాబూజీ' జయంతి,సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అశోక్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రములో అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లులర్పించి మాట్లాడారు. జగ్జీవన్ రామ్ ఎస్సీ, ఎస్టీ. బిసి, మైనార్టీ వర్గాల కోసం చేసిన కృషి మరువలేనిదని, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారుస్వామి,మధుకర్, భాస్కర్,సునీల్, సతీష్,రవి,రహీమ్ పాషా,ఈసక్, తదితరులు పాల్గొన్నారు



## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### ఐదుగురు అరెస్ట్..25 లీటర్ల గుడుంబా స్వాధీనం

గీసుగొండ ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య): ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ,మనుగొండ, ఎలుకుర్తి గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. దాడుల్లో గీసుకొండకు చెందిన పోలేపాక సబిత,కోట స్రవంతి, ఎలుకుర్తి కి చెందిన బొడిగే దేవేంద్ర,బొల్లు సాంబ లక్ష్మి,మనుగొండకు చెందిన ఎంబడి మల్లమ్మ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (25) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.ఈ దాడులలో ఎస్.ఐ జ్యోతి,సిబ్బంది లక్ష్మణ చారి,విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు



హనుమకొండ , ఏప్రిల్ 0 5 ,మేజర్ న్యూస్ సూర్య: ఐజేయు అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు అన్నారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడ బ్ల్యూజే (ఐజేయు) మాత్రమే నని అన్నారు.

రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటే షన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాల లో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామ న్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబా లను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడ బ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎంఏ. నయీం,సీనియర్ నాయకులు షఫీ ఉర్ రహమాన్,బి. శ్రీహరి రాజు,నామని శ్రీ కిషన్, దామోదర్, వంగ రమేష్, గజ్జి రమేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు - తాటికాయల కుమార్

వరంగల్(గీసుగొండ) ఏప్రిల్ 05 మేజర్ న్యూస్(సూర్య)బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని,గాంధేయవాదిగా భారత స్వాతంత్ర్య పోరాటంలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారని కొనియాడారు. సుదీర్ఘ కాలం కేబినెట్ మంత్రిగా పనిచేసిన అనుభవంతో భారతదేశ వ్యవసాయ ఆధునికీకరణకు కృషి చేశారన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమ నిర్మాత, అంటరాని వారి సమానత్వానికి పోరాటం చేసిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అన్నారు.జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు మాట్లాడుతూ నేడు సమాజం అసత్య ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజానిజాలు తెలుసుకొని మసులుకోకపోతే సమాజం తిరోగమనం వైపు పయనిస్తుందన్నారు. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను




కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువత పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్,నామోజు శ్రీనివాస్,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, సభ్యులు పోశాల కుమారస్వామి, మండల బాధ్యులు హరిప్రసాద్, మల్హార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అపన్నహస్తం

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు అపన్న హస్తం అని పాలకుర్తి నియోజకవర్గం శాసనస భ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారంతొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.పట్టణ కేంద్రంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మండలంలోని వీవిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు సుమారు 55,28,555 రూ.,విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే,ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు, వైద్యా ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురైనా చెక్కులను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడే అందించడం జరుగుతుందన్నారు.,రాష్ట్ర ఒకవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కూడా పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.గత బీఆర్ఎస్



ప్రభుత్వంలో వారి పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిపించవలసిన బాధ్యత మన పార్టీ నాయకులపై ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం




చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంజి ప్రసాద్ రెడ్డి, తూనం శ్రావణ్ గంజి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్నం సోమిరెడ్డి అరిపిరాల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గద్దల పరుశురాం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్
# దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### హనుమకొండలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా
### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 0 5, మేజర్ న్యూస్ సూర్య: మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయ వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయు డని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. తాను ఐపిఎస్ స్థాయికి ఎదగడానికి మహనీయులు కృషి వల్లనేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు, యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నామని అన్నారు. వీటి ద్వారా చాలా జాబ్స్ కోసం కావాల్సిన స్కిల్స్ డెవలప్ చేసేలా అన్నీ కూడా మనం ప్రొవైడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంపొందించే అంశంపై ఎక్కువ అవేర్నెస్ కల్పించాలని కోరారు. విద్యార్థులు యువత చదువులతోపాటు సమాజంలో ఏం జరుగుతుందనేది తెలుసుకునేందుకు ప్రతిరోజు న్యూస్ పేపర్స్ చదవాలని, తద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. దేశానికి సమాజానికి సేవలందించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో అంత పెద్ద స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్ టీ రిజర్వేషన్ కోట ఎక్కువగా ఉంటుందని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొ ని భారత ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన గొప్ప చరిత్ర బాబూ జగ్జీవన్ రామ్ దని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.








## బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం
### గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్): భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోహరిత విప్లవం, భారతవ్యవసాయాన్నిఆ ధునీక ఒడడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తుల రవి, లక్ష్మణ్ నాయక్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఆదేశాల మేరకు ములుగు డిఎస్పి రవీందర్ ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, స్వతంత్ర భారతదేశ మొదటి ప్రభుత్వంలో కార్మిక శాఖ మాత్యులుగా బాధ్యతలు నిర్వర్తించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్ఐ జగదీష్, ఉమెన్ ఆర్ఎస్ఐ నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత బాబు జగ్జీవన్ రామ్ స్పూర్తితో ముందుకు వెళ్లాలి

## రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, ఏప్రిల్ 0 5, మేజర్ న్యూస్ సూర్య: యువత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ను స్ఫూర్తిగా తీసుకుని ముం దుకు వెళ్లాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో వరంగల్ నగరంలోని ఎల్ బి కళాశాల జయ సేన మెమోరియల్ ఆడిటోరియం లో శనివారం నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరైనారు. నగర మేయర్ గుండు సుధారాణి ,జిల్లా కలెక్టర్ డా.సత్య శారదలతో కలసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అందరూ సమానంగా ఉండాలని, అంటరాని తనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయులని



తెలిపారు.వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని తెలిపారు. ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగానికి డాక్టర్ బాబాసాహెబ్




అంబెడ్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రాం ఇద్దరు రెండు కండ్లు అని మంత్రి కొనియాడారు. కాగా ఈరోజు దేశంలో ఎగుమతులు ఉన్నత స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమార్ లోక్సభ స్పీకర్గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో కీలక పాత్ర పోషించనట్లు మంత్రి గుర్తు చేశారు. నూతనంగా నిర్మించే జిల్లా కలెక్టరేట్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రామ్, జ్యోతి భా పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, వరంగల్ నగరంలో అంబెడ్కర్ భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని దళిత నాయకులు



మంత్రిని కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో నాలుగు దశాబ్దాలు అవిరాళ కృషి చేసిన మహోన్నతుడు బాబూజీ అని కొనియాడారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అస్ప ృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్రాం చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి నిరూపమాన సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

జనగామ అర్బన్, ఏప్రిల్ 0 5, మేజర్ న్యూస్ సూర్య: మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షులు పి. వెంకట స్వామి సభాధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతి నిధులు తో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి.నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగా రూపుదిద్దుకు న్న బాబూ జగజ్జీవన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడం తోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్లు తోనే ఎదుగుతూ వారి ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరముందని అన్నారు. దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసం తో బీహార్ నుండి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేక శాఖలను సమర్ధవంతంగా నిర్వహిం చారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేం దుకు ,ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు. విద్యార్థుల





ను భాగస్వామ్యులను చేయాలని, జీవిత చరిత్రను పాఠ్య అంశముగా చేర్చాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్



జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. జిల్లాలో షెడ్యూల్ కులాల పాఠశాలలు, గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మెడ శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష పసుపు చామంతి పూలతో పుష్పార్చన

హనుమకొండ, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ సూర్య, శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష పసుపు రంగు చామంతి పూలతో పుష్పార్చన కార్యక్రమం శనివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్ర కాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవ వేడుకలు శనివారం నాటి కి ఏడవ రోజుకు చేరుకుంది. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వ హించారు. అనంతరం అమ్మ వారికి లక్ష పసుపు రంగు చామంతి పూలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె. శేషు భారతి తదితరులు పాల్గొన్నారు.



# కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని బలి చేసి కాంగ్రెస్ లోకి వెళ్ళాడు




## బాబు జగ్జీవన్ రామ్ కు బార్ ఘన నివాళి




వరంగల్ లీగల్: ఏప్రిల్ 5: మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా సేవలు అందించారని,అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను జిల్లా న్యాయవాదులు కొనియాడారు. ఆయన కుమార్తె మీరా కుమార్ స్పీకర్ గా ఉన్న సమయం లోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని గుర్తు చేసుకున్నారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుదర్శన్, బార్ కౌన్సిల్ సభ్యులు బైరాపాక జయకర్, హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి మంద విజేందర్ పటేల్, న్యాయవాద సంఘాల కార్యవర్గాలు, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు



మల్హర్, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య :నేడు శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీత రాముల కళ్యాణాన మహోత్సవ వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల - పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి గ్రామాల మానేరు సరిహద్దు సమీపంలో ఉన్న కాకతీయుల ప్రాచీన ఆలయమైన చంద్రవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాలను శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా ఎంతో అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ వేడుకలకు తాడిచెర్ల మల్లారం, పెద్దతూండ్ల, ఖమ్మంపల్లి గ్రామాల ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

### మంత్రి పదవుల్లో మాలలకె ప్రాధాన్యత

### జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

### కడియంను రాజకీయ సమాధి చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్05,మేజర్ న్యూస్(సూర్య):మాదిగలంతా ఒక్కటై కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుసమావేశంలో రాజయ్య మాట్లాడుతూ పార్టీలు శాశ్వతం కాదని కులం శాశ్వితమని అన్నారు. రాష్ట్రంలో అలాగే ఎక్కువశాతం నియోజకవర్గంలో మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ మంత్రి పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించిందని మాదిగలకు క్యాబినెట్ లో గుర్తింపు లేదని,కేంద్రంలోని ఎంపీలలో కూడా మాదిగలకు సామాజిక న్యాయం జరుగలేదని పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్,అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నమాదిగల గురుంచి పోరాటం చేయడం జరిగిందన్నారు.ఆయన చట్టసభల్లో 50 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా, 34 సార్లు క్యాబినెట్ మంత్రిగా,దేశానికి మొట్టమొదటి ఉప ప్రధానిగా చేయడం జరిగిందన్నారు.బైండ్ల కులం వారు ఉమ్మడి జిల్లాలో తక్కువగా ఉన్నారని కడియం అసలు సిసలైన బైండ్ల కాదని విమర్శించారు. కడియం శ్రీహరి తన స్వార్థ ప్రయోజనాలకు నియోజకవర్గాన్ని బలి చేసి కాంగ్రెస్లోకి వెళ్లాడాని దుయ్యబట్టారు. దేవాదుల ప్రాజెక్టులు తన హయాంలో వచ్చాయని కడియం దేవాదుల సృష్టికర్త అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కడియం నీవేమన్నా సీఎంవా చంద్రబాబు నాయుడు కంటె గొప్పోడివా అని ప్రశ్నించారు.నియోజకవర్గానికి18 రెసిడెన్షియల్ స్కూళ్ళు తెచ్చింది తానని,కడియం విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల తీసుకురాలేదని ఎద్దేవా చేశారు.తెలంగాణ వచ్చిందంటే మాదిగల కృషి వల్లనేనని,తన హయాంలో 23 వేల ఇందిరమ్మ ఇల్లు తీసుకురావడం జరిగిందన్నారు.సన్న బియ్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత జగ్జీవన్ రామ్ జయంతికి ఆయన విగ్రహానికి పూల మాల వేసే సమయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కవిత ఇవ్వడం లేదని మండిపడ్డారు .తాను మాదిగనని డప్పు కొడుతా, దరువు వేస్తానని కడియం బైండ్ల అయితే దమ్ముంటే జమిడికే కొట్టాలని సవాల్ విసిరారు. మాదిగలంత ఆత్మ గౌరవంతో బతకాలని ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్,కాంట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్,మాజీ జడ్పీటిసి గుర్రం యాదగిరి, కొత్తపల్లి భిక్షపతి,చాడా కుమార్, మారపాక నాగరాజు,బైరపాక ప్రభాకర్,మేకల మల్లేశం,సంకెళ్ళ రవి, కమలేష్, మహేందర్ రెడ్డి,భాగ్యలక్ష్మి,పిట్టల శ్రీనివాస్,హీరా సింగ్,బొంకూరి మహేష్ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




మహాదేవపూర్ ఏప్రిల్ 5 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం కాలేశ్వరం కన్నేపల్లి,గ్రామ లో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ రాణి బాయ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెగాని అశోక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు మాజీ ఎంపిటిసి మమత నాగరాజు మహిళా మండలి అధ్యక్షులు బండెల సత్తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కటకం అశోక్ వామన్ రావు శివరాజు ముండయ్య మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ , సమ్మయ్య రాజమౌళి గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని గ్రామం లో పాద యాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ –జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన, ఎండి అక్బర్ ఖాన్.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమంలా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని 1 , 2 వార్డులలో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నియోజకవర్గం కోఆర్డినేటర్ కూచన రవళి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని





కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు..దేశవ్యాప్తంగా ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. మహాత్మా గాంధీ , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు కాపాడుకుంటూ ఉద్యమిద్దాం అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణి చారిత్రాత్మకం

### ఎస్సి సెల్ చైర్మన్ దండు రమేష్

మల్హార్, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య : నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణి చేయడం చారిత్రాత్మకమని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో దండు రమేష్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణి చేస్తున్నా మొదటి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమే అని అన్నారు.గొప్ప మానవియ పథకాన్ని ప్రారంభించి సన్న బియ్యం నిరుపేదలకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు భాగస్వాములని సన్నబియ్యం పంపిణిలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సన్న బియ్యం పంపిణి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ దన్నపూనేని అశోక్ రావు, మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, పాక్స్ డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు,



మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, బొబ్బిలి రాజు, అర్ని ఉదయ్, ఇందారపు ప్రభాకర్, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వర్లు రావు, చంద్రమౌళి, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

పరకాల ,ఏప్రిల్ 0 5, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ కొద్దిరోజుల క్రితం మృతి చెందగా శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. రజినీకాంత్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ,యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# నావికా దళంలో ఉద్యోగానికి ఎంపికైన ఏదునూరి రవితేజ

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 05,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రాజు ఫిట్నెస్ అకాడమిలో శిక్షణ పొందిన విద్యార్థి ఏదునూరిరవితేజ ఇండియన్ నావికాదళంలో ఉద్యోగానికి ఎంపిక అయినట్లు కోచ్ రాజు మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో స్థానిక సీఐ వేణు,ఎస్సై వినయ్ లు పాల్గొని రవి తేజను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి లు గజ్జెల రాజు,చంద్రశేఖర్ రెడ్డి,గట్టు మనోహర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపు నింపడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్ద పీట**

**పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**గత పాలకులు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు**

**ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలి**

జఫర్ గడ్, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల కడుపునింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని రఘునాథ్ పల్లి, కూనూర్, కోణాచలం, జఫర్గడ్ మండల కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం తెలిపారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తూ తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ







ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆదరణ, ఆశీస్సులు ఉండాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాకముందే కొంతమంది అప్పుడే అనవసర విమర్శలు మొదలు పెట్టారని సొంత టీవీ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసుకొని పేపర్ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శిలే లక్ష్యంగా దాడి చేస్తున్నారని ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు సమర్ధంగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ఇచ్చిన సంక్షేమ బాగాలేకున్న ఆర్థిక పరిస్థితులను అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు.నియోజకవర్గంలో గత పాలకులు అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఆరోపించారు. పదవులు అమ్ముకున్నారు, పనులు అమ్ముకున్నారు, పథకాలు అమ్ముకున్నారని, వారికీ తెల్లారిలేస్తే తాగుడు, తినుడు, ఎగురుడు, దునుకుడే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. గడిచిన 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయం గాడి తప్పిందని, అభివృద్ధి అస్తవ్యస్తం అయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి అంటింటిని గాడిలో పెట్టె ప్రయత్నం చేస్తున్నానని, ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు మంజూరు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించానని వెల్లడించారు. శంకుస్థాపనలు చేసిన పనులన్నీ టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభం అయ్యాయని 2ఏళ్లలో అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడం మాత్రమేనని పేర్కొన్నారు. నేను ఎక్కడా తప్పు చేయను, ఎవరి ముందు తల వంచనని స్పష్టం చేశారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగానే నా పని తీరు ఉంటుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డిఓ డిఎస్ వెంకన్న, తాసిల్దార్ శంకరయ్య, ఉప తాసిల్దార్ అనిల్ బాబు, ఎంపీడీవో సుమన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాలు ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెం బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్లు లు సంపత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల బాబు, భూక్య సురేష్, చీర బోయిన శ్రీనివాస్, ఇల్లందుల మొగిలి, కుల రాజు ఎడ్ల వెంకటయ్య, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మలు

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

హసన్ పర్తి, ఏప్రిల్05, మేజర్ న్యూస్ (సూర్య): వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. శనివారం హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శాఖ మహాసభ గిన్నారపు రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించింద న్నారు. నిజాలను నిగ్గు తేలి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం దేశ పురోగతి కోసం అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం బికేఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ.. దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం అవుదామని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది.






# మారుమూల గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## మూడు కోట్ల డ్బై ఐదు లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## వెల్లంపల్లిలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



టేకుమట్ల ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట, ఆరేపల్లి, గుమ్మడవల్లి, కుందనపల్లి, వెల్లంపల్లి, దుబ్యా ల, ఏం పెడ్, వెంకట్రావుపల్లి ( బి ) గ్రామాలలో 375 లక్షలతో సీసీ రోడ్లు, రాఘవ రెడ్డి పేట నుండి వెల్లంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మారుమూల గ్రామాల అభివృద్ధికి, అనేక సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి దక్కిందని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంపన్నులతో సమానంగా పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, అందులో



భాగంగానే వెల్లంపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రమరతం పడుతున్నారని, రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో ఎన్నుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు, ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమురయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, నల్లబెల్లి విజేందర్, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి కుమార్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ రఘో త్తం రెడ్డి, బొల్లి కొండ రాజయ్య, వంగ ప్రభాకర్, వంగ కుమారస్వామి, ఎలవేణి రాజేందర్, కొయ్యాల చిరంజీవి, కూర వెంకటరాజిరెడ్డి, ఆరేపల్లి తిరుపతి, పొన్నం సాంబయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్ రావు, సంగి రవి, పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, ఏనుగు తిరుమలా లచ్చిరెడ్డి, పోలు దాసరి రాజేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, ఆయా గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## పాముసూరులో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్05,మేజర్ న్యూస్(సూర్య):డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మండలం పామునూ రు గ్రామంలో రాష్ట్ర దళిత నాయకుడు కలకోల యాదగిరి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కరు ణాకర్ రెడ్డి,బీజేపీ వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి,పోలేపెల్లి సంపత్ రెడ్డి,ఇనుగాల సంపత్ రెడ్డి పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలకోలయాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ ఉప ప్రధానిగా,ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ బహుజనుల కొరకు రిజర్వేషన్ ఫలాలు అందే విధంగా ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగారని దాదాపు 50 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా భారత దేశ తొలి ఉప ప్రధానిగా చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిన అశోక్ గౌడ్, పాలాటి ఎల్లయ్య , కలకోల యాకస్వామి, బాల్లేకొమురెల్లి, బాల్లే వెంకటయ్య, బాల్లే శీను, మునిగాల శీను,కలకోల ఐలయ్య, వెంకటేశు కలకోలఎర్ర సుధాకర్ , కలకోల నరేందర్, సుక్కరాజు బత్తిని రాజు,కలకోల వెంకటేశు, ఐలయ్య, పాలాటి బాబు, సుధాకర్, బండ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండలంలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



గణపురం,రూరల్ ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గొల్లపల్లి, బస్వరాజు పల్లి,రవినగర్, జంగుపల్లి, గ్రామాల్లో శనివారం భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు,జై భీం,జై సంవిధాన్ లో బాగంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ, అంబేద్కర్,రాజ్యాంగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్,కార్యక్రమ మం డల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార స్వామి, గణపురం మండలం వైస్ ఎంపీపీ విడదనేని అశోక్, మండల అధికా ర ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని అన్నారు₹. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. భారత రాజ్యాంగమును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు ఆద్వర్యంలో నెల రోజులు మండల వ్యాప్తంగా జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు,విద్యావంతులు పాల్గొని విజ యంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షు లు ఉడిగే అరుణ్ కుమార్, కోటంచ డైరెక్టర్ ఏనుగుల సంపత్, సీనియర్ నాయకులు మర్రి ఐలయ్య, పోలు బుచ్చయ్య, బైకాని రాజ్ కుమార్, లక్కం రాములు, భూతం సంపత్, బస్వరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, మాజీ ఎంపీటీసీ జంగిలి భవిత–సుధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బుగ్గ తిరుపతి, సైన్ల సమ్మయ్య, సైన్ల తిరుపతి, కుమారస్వామి రవినగర్ ,జంగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంగా వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల– భాస్కరరావు, మానుక మధు, సంపత్ రావు పాల్గొన్నారు.

## వేసవికాలంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి.. తొర్రూరు శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్ కుమార్,



తొర్రూర్ ఏప్రిల్ 05,(సూర్య న్యూస్) డివిజన్ కేంద్రంలో శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతు ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలి అన్నారు.అత్యవసర సమయంలో మాత్రమే బయటికి రావాలని, ఉదయం,సాయంత్రం ఎండ దెబ్బ వల్ల కలిగే తలనొప్పి వాంతులు, విరేచనాలు,జ్వరము కండరాల నొప్పులు పలు రకాలైన అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు.ఎండాకాలంలో శరీరానికి ఎక్కువ నీరు అవసరమని మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు అదేవిధంగా మజ్జిగ మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఎండ దెబ్బ నుండి ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు అన్నారు.దీర్ఘకాలిక జబ్బులు బిపి షుగర్ ఉన్న వారు ఎండలో తిరుగొద్దని అన్నారు. 24గంటల - వైద్య సేవలకు అన్నారం రోడ్ లో ఉన్న శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముక్తార్ పాషా స్మారక స్థూప ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి.



బయ్యారం, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్యఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగుబ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం బయ్యారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించి,జనరల్ బాడీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రంమాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు,పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగు దశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు.కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.కామ్రేడ్ పాషన్న ది.24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ ఎస్.కె ముక్తార్ పాషా స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి. రాసోద్దిన్,ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్,సహాయ కార్యదర్శి మాందంశెట్టి నాగేశ్వరరావు,నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# దళిత అస్థిత్వ చైతన్యపు దారి దీపం బాబూ జగ్జీవన్ రామ్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):దళిత అస్థిత్వ చైతన్యపు దారి దీపం బాబు జగ్జీవన్ రామ్ అని కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామి రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దళిత వర్గంలో పుట్టి ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తొలి రోజుల్లోనే అత్యంత చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టి కార్మిక, వ్యవసాయ, కమ్యూనికేషన్, రక్షణ మొదలైన రంగాలలో ఆయన సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా, రాజకీయ, అంబేద్కర్ సంఘం నాయకులు, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరం





## ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య) పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని,ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పాలకుర్తి మండలాలానికి చెందిన 40 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మరియు పాలకుర్తి మరియు దేవరుప్పల మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ. 38,83,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడ మహిళలకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ ఒక గొప్ప వరమని అదేవిదంగా అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా వైద్య అవసరాల వంటి తీవ్రమైన సమస్యల్లో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో ప్రభుత్వం నుంచి అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తోందని తెలిపారు.తన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వానికి హక్కుగా సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సహాయం వల్ల అనేకమంది నిరుపేదలకు చికిత్స చేయించుకోవడం, కుటుంబ బాధ్యతలు నిర్వహించడం సాధ్యమవుతుందని వారు వివరించారు.అలాగే, ప్రభుత్వ పథకాలను అర్హులు పొందడానికి ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని, అందుకు అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని స్పష్టం చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావ్య మంజుల భాస్కర్,పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి,పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య,మండల నాయకులు పెనుగొండ రమేష్, ఎండీ సలీమ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ మదర్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్, పన్నీరు వెంకన్న,ఎడవెల్లి పురుషోత్తం,అనుముల అంజిరావు మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, రెవెన్యూ సిబ్బంది పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలి

## - జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య
## - ఘనంగా 117వ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి

మరిపెడ,ఏప్రిల్ 05,మేజర్ న్యూస్(సూర్య):స్వాతంత్ర్య సమరయోధుడు,దళిత జన బాంధవుడు,సమతావాది, సంఘసంస్కర్త,మాజీ ఉప ప్రధాని,డా.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ కేంద్రం, అబ్బాయి పాలెం, గుండెపూడి,తాళ్ళ ఉకాల్ , ఎడ్జెర్ల,తదితర గ్రామాలలో శనివారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ,సామాజికంగా అభివృద్ధి చేయడానికి కృషి ఉద్యమించాలన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను పారదోలాలని పిలుపు నిచ్చారు.ఈనెల 11న, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య,కెవిపిఎస్ మండల నాయకులు వడ్డకొండ గంగరాజు,సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న, ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ గోపి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజ్,మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం నాయకులు కేలోత్ శ్రీనివాస్ నాయక్,కారు డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు రవి,వివిధ గ్రామాలకు చెందిన కెవిపిఎస్ నాయకులు మల్లెపంగు విజయ్,మధుసూదన్, నరేష్,వడ్డకొండ మాల్సూర్, వడ్డకొండ రాములు, మామిడాల శ్రీకాంత్,గంట ఎల్లయ్య, జినక వెంకన్న గంగుల వెంకటేష్,చింత వెంకటేష్,దాసరి వెంకన్న, గోపి రమేష్,తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందించిన ఎడవెల్లి సోంమల్లయ్య



పాలకుర్తి ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ కి చెందిన గాదెపాక (రిక్షా) రాంమల్లు అనారోగ్యంతో గత నెల 23న మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య శనివారం గాదెపాక రాంమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య, మాధవి, కుమారులు సన్నీ, సందీప్, సంతోష్, పోషమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్) డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం, కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, ఎడవెల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీఉపప్రధానిబాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూళ్ళ వెంకన్న





నెల్లికుదురు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్(సూర్య) స్వాతంత్ర సమరయోధులు,గొప్ప సంఘసంస్కర్త మాజీ ఉపప్రధానిబాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తూళ్ళ వెంకన్న అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తూళ్ళ వెంకన్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించి,ఆయన చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ 50 సంవత్సరాల సుధీర్ఘకాలం పార్లమెంట్ సభ్యులుగాకొనసాగారని అన్నారు.గొప్పసంఘసంస్కర్తగాఎన్నోకార్యక్రమాలు చేపట్టిప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో జెల్ల వెంకటేష్, నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య,వరిపెల్లి పూర్ణచందర్,పులి రామచంద్రు,గొట్టుముక్కుల ఆది రెడ్డి,ఈసంపల్లి సైదులు,వరిపెల్లి ఉప్పలయ్య,తుళ్ళ వివేక్,హెచ్ మల్లేష్,వంగాల ఈశ్వర్,ప్రకాష్,రాజేష్,గడ్డమీది వేణు,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఘనంగా ఉప ప్రధాని జయంతి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తహసిల్దార్ కే.రాజు పురస్కరించి ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ కృషి



**అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ కృషి**

**- షెడ్యూల్ కులాల ఉన్నతికి ఎనలేని పోరాటం**

**- 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా కొనసాగిన నేత**

**- మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రియాజ్ పాషా**

మరిపెడ,ఏప్రిల్ 05,మేజర్ న్యూస్(సూర్య):అణగారిన వర్గాల అభివృద్ధి కోసం,వెనుకబడిన షెడ్యూల్ కులాల ఉన్నతికి పోరాటాలు చేసిన మహానేత బాబు జగజీవన్ రామ్ అని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా అన్నారు.శనివారం బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని మరిపెడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ పాషా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు.కులరహిత సమాజం కోసం,సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు.అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగజీవన్ రాములు స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. 1936లో తొలిసారిగా పార్లమెంటేరియన్ గా ఎన్నికైన ఆయన 1986 వరకు 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా కొనసాగిన ఏకైక నేత అన్నారు.భారత క్యాబినెట్లో రక్షణ మంత్రిగా,ఉప ప్రధానిగా ప్రజాస్వామ్యంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు.అదే సమయంలో షెడ్యూల్ కులాలు సమాజంలో ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు ఆయన చేసిన సంస్కరణలు పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ కోశాధికారి మచ్చ రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,గౌరవ సలహాదారు వేణుగోపాల్, సభ్యులు షేక్ అక్తర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ 118 వ జయంతి



పాలకుర్తి ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని పాలకుర్తి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాదగిరి స్వామి మాదిగ హాజరై,మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం ఆనగారిన వర్గాల హక్కుల కోసం అల్పెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ బీహార్లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే వివక్షను ఎదుర్కొన్నారు. వివక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించాడు మరియు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి, తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయి.ఆయన ఆశయాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు దండు రామచంద్ర మాదిగ,జిల్లా నాయకులు జలగం నరేష్ మాదిగ,కవి రచయిత డాక్టర్ రాపోలు సత్యనారాయణ,మన్నపు విజేందర్,దేవసాని ఉపేందర్,విహెచ్పిఎస్ యాదగిరి,చింత ఆంజనేయులు, గంగారపు యాకన్న, జె నాగమ్మ పాల్గొన్నారు.

# అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి




కాజీపేట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని బాపూజీ నగర్ చౌరస్తాలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిలువేరు విజయభాస్కర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే స్వరాజ్య స్థాపన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అస్పృశ్యత నివారణకు హరిజనోదరణ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని, ఏ పదవి చేపట్టిన సమర్థవంతంగా నిర్వహించి దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అలాంటి గొప్ప నాయకుడు కి కాజీపేట పట్టణంలోని బాపూజీ నగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని స్థాపించాలని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు జిల్లా అధికారులకు అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సల్లూరి నాగేశ్వరరావు, భూషపాక శ్రీనివాస్, మాతంగి స్వామి, కటుకూరి శ్రీనివాస్, గాజుల ప్రసాద్, కటారి శ్రీనివాస్, కారిగారి నగేష్, దుప్పరి శివకుమార్, కాళేశ్వరి సుదర్శన్, కాలేశ్వరం రేణుక, ఎనగందుల మాలతి, కోలా ఉమా, సిరిపాక పునీత తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్ కోదండ రామాలయం ముస్తాబు

## నేడు సీతారాముల కళ్యాణ మహోత్సవం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ కోదండ రామాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు కావేరి సీడ్స్ అధినేత గుండవరం వనజ భాస్కర్ రావు దంపతులు హాజరుకానున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సీతారాములను దర్శించుకునేందుకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు శ్రీ రంగనాథ చార్యులు తెలిపారు.

## పిల్లలకు చక్కని భవిష్యత్తును అందించాలి

## కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్





కేసముద్రం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ (సూర్య):పిల్లలకు చక్కని భవిష్యత్తును అందించడానికి,వారి శ్రేయస్సును కాపాడడానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ప్రాంగణంలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రు లు హాజరయ్యారు.తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ,బాధ్యతతో వ్యవహరించడం చాలా అవసరం అన్నారు.పిల్లలకు మంచి విద్యను అందించాలని వారికి చదువుల పట్ల ఆసక్తిని కల్పించాలన్నారు.పిల్లలకు మంచి నడవడిక, నైతిక విలువలను నేర్పించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, డైరెక్టర్లు గడ్డమీది నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





-పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్,

-ఆడపిల్లలకు ఆర్థిక భరోసా

'కళ్యాణ లక్ష్మి'షాదీ ముబారక్'

-చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర: ఏప్రిల్ 5 (సూర్య న్యూస్):పేద ప్రజలకు అండగా నిలిచేది సీఎంఆర్ఎఫ్ అని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. మండలంలోని మొత్తం 8 మంది లబ్ధిదారులకు గాను 8,00,928 రూపాయలు విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మరియు 20 మంది లబ్దిదారులకు గాను 5, 98,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని, వీటి ద్వారా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా నెరవేరుస్తామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రకంగా లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్, మండల వ్యవసాయ అధికారి స్వామినాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పూర్ణచందర్, గోపాల్ నాయక్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల్ ఐలయ్య,

పెద్దవంగర ఏప్రిల్ 5 (సూర్య న్యూస్)దేశంలో గొప్ప సంఘసంస్కర్తగా పేరొందిన వ్యక్తి బాబు జగ్జీవన్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి "బాబుజి" గా ప్రసిద్ధి చెందాడు. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు ఉంటూ వివిధ మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగా సేవలందించినటువంటి వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం పోరాటం, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని కూడా చేపట్టారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరాం సుధీర్, జాటోత్ హేమాని, పూల్ సింగ్, చింతల భాస్కర్, శ్రీను, నిమ్మల విజయ, గద్దల వెంకన్న, రాసాల సమ్మయ్య, దంతాలపల్లి శ్రీను, నారాయణ, బిక్షపతి, యాకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కేసముద్రం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య):బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ..అణగారిన వర్గాల నుంచి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలోని అసమానతల మీద అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి దేశంలోనే ఉత్తమమైన దేశ ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని, బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదార్ , టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు,సీనియర్ నాయకులు మంద సాయి బాబా,అన్నపాక వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్, సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల యాక స్వామి, జెల్లంపల్లి సుధాకర్, పానుగంటి సుధాకర్, వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

### - అబ్బాయిపాలెం లో పిఆర్ రోడ్లను పరిశీలిస్తున్న

### - సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



మరిపెడ,ఏప్రిల్ 05,మేజర్ న్యూస్(సూర్య):గత సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శనివారం ఆయన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అతివృష్టి తో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు చెలకలను,ఇండ్లను అట్లాగే రోడ్లను ఆర్భాటంగా కేంద్ర రాష్ట్ర పరిశీలన బృందాలు ఆనాడే అంచనాలు వేసిన నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంవత్సరం కాలం ముగించుకొని మరో రెండు నెలలలో వర్షాకాలం ప్రారంభం కానున్న సందర్భంగా పనులను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మొద్దు నిద్ర వీడి పనులనుప్రారంభించాలన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే పనులు కొనసాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య,నాయకులు నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న,స్థానికులు తదితరులు ఉన్నారు.

## రైతు రక్షణ సమితి మండల అధ్యక్షున్ని పరామర్శించిన నాగుర్ల..



నడి కూడ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం రైతు రక్షణ సమితి మండల అధ్యక్షుడు వాంకే రాజు వారి తాత అనారోగ్యంతో వాంకె రాజేశ్వరరావు పరమపదించగా శనివారంతెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు .వారి నివాసానికి వెళ్లి,వారి చిత్రపటానికి పూలు వేసి,నివాళులు అర్పించి, వారిని వారి కుటుంబసభ్యులనుఓదార్చి, పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు డా. మోటె చిరంజీవి, లోకటి శ్రీనివాస్, కొర్రి నాగరాజు, వాంకే శ్రీనివాస్, జూపాక భాస్కర్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి



కాజీపేట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య) స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశం కోసం పోరాడుతూ అణగారిన వర్గాల కొరకు పోరాడిన సంఘ సంస్కర్ణకర్త. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమార్డ్ కమిషన్ ముందు వాదన వినిపించారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వతంత్రం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా, కమ్యూనికేషన్ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రవాణా, ఆహార, వ్యవసాయ, రక్షణ వంటి కీలక శాఖలకు బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు. భారతదేశంలో ఎక్కువ కాలం పని చేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డ్ సృష్టించారు. ఆయన జన్మదినన్ని భారతదేశ అంతట సమతా దివాస్ సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గబ్బెట అన్నారు. ఈ కార్యక్రమం లోబొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, కుమ్మరి కోటి లింగం, గొర్రె గోపాల్, బొక్క సామి, ఇమ్మడి రాజు, సందేల విజయ్ చిలుక విజయరావు, కొడవటి రవి, గద్దం అశోక్, కుమ్మరి సాంబయ్య, బెరిగెల వినయ్, బొడ్డు సదానందం, కుమ్మరి ప్రతాప్, మాచర్ల జయకర్, సిరిపాక మోజెస్, గబ్బెట కరుణ్ (సిద్ధి), మంద శ్రీనివాస్, నల్ల వెంకటస్వామి, మాతంగి మోహన్, బొడ్డు దేవయ్య, మరియదాస్, కాదాసి రామస్వామి, మూర్తి, బంగారు నవీన్, కందుకూరి సారయ్య, గొర్రె సంతు, అనిల్, రాజు, గద్దం కుమార్, మాచర్ల సుధాకర్, ఇంజ రఘు, వస్కుల దేవేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కమలాపూర్ ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా పనిచేసి దళితుల సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. జోహార్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి అతి పిన్న వయస్కుడైన మంత్రిగా గుర్తింపు పొందారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి హరిత విప్లవాన్ని విజయవంతంగా నడిపించిన మంత్రిగా పేరొందారని అన్నారు. భారతదేశంలో అత్యధిక కాలం కేబినెట్ మంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పుల్ల కొమరయ్య, గౌరవ అధ్యక్షులు మాట్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పుల్ల శోభన్



బాబు, శనిగరపు జనార్ధన్, పుల్ల ఐలయ్య, పుల్ల శ్రీనివాస్, పుల్ల శ్రీకాంత్, మాట్ల రాజు, పుల్ల పున్నం చందర్, డాక్టర్ పుల్ల కుమారస్వామి, పుల్ల నవీన్, మాట్ల శ్రీధర్, పుల్ల రమేష్, పుల్ల రవితేజ, గిన్నారపు సుధీర్, శనిగరపు మాధవ్, ఆకినపల్లి సన్నీ, పుల్ల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం..





### -పలు గ్రామాల్లో,జై గాంధీ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం

### ఏఎంసి వైస్ చైర్మన్,అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్

దంతాలపల్లి,ఏప్రిల్ 05(సూర్య న్యూస్ ): భారతీయులు అత్యంత పవిత్రమైనదిగా, ప్రపంచంలోనే గొప్పదిగా భావించే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్ అన్నారు.ఏఐసిసి పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రామవరం,తూర్పు తండ గ్రామాలలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి,సందేశాన్ని ప్రజలకు వివరించారు.ముందుగా మహాత్మాగాంధీ,బిఆర్. అంబేద్కర్,రాజ్యాంగం చిత్రపటాలను చేత బూని గ్రామాల్లో ర్యాలీ చేపట్టి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలు,ప్రతిజ్ఞ చేశారు.శాంతి అహింసలను మూల సూత్రాలుగా బోధించిన మహాత్ముడి స్ఫూర్తిగా, అందరికి సమాన హక్కులు కల్పించిన బిఆర్.అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ,కాపాడుకుందామన్నారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్,జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి,లింగారెడ్డి,రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మినేని సతీష్, పొన్నోటి బాలాజీ,జిల్లా యూత్ కార్యదర్శి ఆవుల సురేష్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,తండా రాములు,నవీన్ రెడ్డి,మార్త శ్రీనివాస్,జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్ కోదండ రామాలయం ముస్తాబు

### నేడు సీతారాముల కళ్యాణ మహోత్సవం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ కోదండ రామాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు కావేరి సీడ్స్ అధినేత గుండవరం వనజ భాస్కర్ రావు దంపతులు హాజరుకానున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సీతారాములను దర్శించుకునేందుకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు శ్రీ రంగనాథ చార్యులు తెలిపారు.

## పిల్లలకు చక్కని భవిష్యత్తును అందించాలి

### కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్





కేసముద్రం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ (సూర్య):పిల్లలకు చక్కని భవిష్యత్తును అందించడానికి,వారి శ్రేయస్సును కాపాడడానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ప్రాంగణంలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రు లు హాజరయ్యారు.తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ,బాధ్యతతో వ్యవహరించడం చాలా అవసరం అన్నారు.పిల్లలకు మంచి విద్యను అందించాలని వారికి చదువుల పట్ల ఆసక్తిని కల్పించాలన్నారు.పిల్లలకు మంచి నడవడిక, నైతిక విలువలను నేర్పించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, డైరెక్టర్లు గడ్డమీది నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





**-పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్,**

**-ఆడపిల్లలకు ఆర్థిక భరోసా**

**'కల్యాణ లక్ష్మి'షాదీ ముబారక్'**

**-చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పెద్దవంగర: ఏప్రిల్ 5 (సూర్య న్యూస్):పేద ప్రజలకు అండగా నిలిచేది సీఎంఆర్ఎఫ్ అని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. మండలంలోని మొత్తం 8 మంది లబ్ధిదారులకు గాను 8,00,928 రూపాయలు విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మరియు 20 మంది లబ్ధిదారులకు గాను 5, 98,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని, వీటి ద్వారా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా నెరవేరుస్తామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రకంగా లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్, మండల వ్యవసాయ అధికారి స్వామినాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పూర్ణచందర్, గోపాల్ నాయక్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్




**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల్ ఐలయ్య,**

పెద్దవంగర ఏప్రిల్ 5 (సూర్య న్యూస్)దేశంలో గొప్ప సంఘసంస్కర్తగా పేరొందిన వ్యక్తి బాబు జగ్జీవన్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి "బాబుజి" గా ప్రసిద్ధి చెందాడు. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు ఉంటూ వివిధ మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగా సేవలందించినటువంటి వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం పోరాటం, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని కూడా చేపట్టారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరాం సుధీర్, జాటోత్ హేమాని, పూల్ సింగ్, చింతల భాస్కర్, శ్రీను, నిమ్మల విజయ, గద్దల వెంకన్న, రాసాల సమ్మయ్య, దంతాలపల్లి శ్రీను, నారాయణ, బిక్షపతి, యాకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కేసముద్రం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య):బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ..అణగారిన వర్గాల నుంచి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలోని అసమానతల మీద అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి దేశంలోనే ఉత్తమమైన దేశ ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని, బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదార్ , టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు,సీనియర్ నాయకులు మంద సాయి బాబా,అన్నపాక వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్, సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల యాక స్వామి, జెల్లంపల్లి సుధాకర్, పానుగంటి సుధాకర్, వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయ, రెవిన్యూ అధికారులు.



బయ్యారం,,ఏప్రిల్ 05. మేజర్ న్యూస్ సూర్యయ్యారం మండలంలోని సంగ్య తండా, వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి, రాంజీ,రెవిన్యూ అధికారి ఆర్ఐ నారాయణ పరిశీలించారు.దీనిలో భాగంగా రైతులు తమ మొక్కజొన్న పంటను ఎత్తనా ప్రదేశంలో అరపోసుకోవాలని సూచన చేశారు.రాబోయే రెండు రోజులు రైతులు మొక్కజొన్న, మిర్చి, పంటలను జాగ్రత్తగా ఎత్తనా ప్రదేశంలో పోసుకొని టార్పాలిన్ కప్పుకొని ఉండాలని,తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారి రాంజీ సూచనలు ఇచ్చారు,దీనిలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు – వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించిన సమాచారం ప్రకారం, జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో అక్కడక్కడ వడగళ్ళ వర్షం ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉన్నదని రైతులకు తెలిపారు.ఈ నేపథ్యం ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గూడూరు టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు కు శనివారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి.లి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్. నాగేల్లి వీరస్వామి. పంజరబోయిన శ్రీను. డ్రైవర్ సాంబయ్య.యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము. షాజహాన్. తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది..





### జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..

నడి కూడ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలం ధర్మారం గ్రామంలో నడి కూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నియోజకవర్గ కోఆర్డినేటర్ కూచన రవళి పాల్గొన్నారు.ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ మరియు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు. ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీనాయకులకుపిలుపునిచ్చారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీ గారితో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి%ు%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా,మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి





### అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు

గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య ):గూడురు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం రోజున కొట్టెం వజ్జయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గం సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రతియేటా ఉపాధ హామీకి బడ్జెట్లో కోతవిధిస్తు నిర్లక్ష్యం చేస్తు పథకాన్ని రద్దుచేయడం కోసం ప్రయత్నం చేస్తు నిధులను ఉత్పత్తి ఇవ్వని రంగాలకు దారిమల్లిస్తుందని వారు ఆరోపించారు. వలుసలు నివారించి కూలీలకు పనికల్పించాలని, ఎలాంటి కొలతలు లేకుండా రోజుకూలి 600రూపాయలు ఇస్తు, కుటుంబంలో ప్రతి ఒక్కరికి 200దినాలు పనికల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలు చేయక కాలం గడుపుతు ప్రజల్లో వ్యతిరేకతను పెంచుకుంటుందని సూచించారు. రేషన్షాపులు ద్వారా మనిషికి 15 కేజీల సన్నం బియ్యం అందించినప్పుడే పేదవాడి కడుపునింపినట్టు అవుతుందన్నారు. మహిళలకు 2500 పెన్షన్, వృద్ధులకు 4000రూపాయలు, రాజీవ్ యువవికాస్ పథకం అర్హులందరికి ఇవ్వాలని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ చాలావరకు అమలుకు పూనుకోలేదు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న, అద్దూరి వెంకన్న, టెకుమోట్ల సమ్మయ్య మండల నాయకులు కొట్టెం సమ్మన్న ,మూతి లక్ష్మయ్య, పెనుక జంపయ్య, జ్యాగ వీరాస్వామి తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం రోజున గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం నివాసి గుడ్ల జంపయ్య వివాహానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్లయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. టౌన్ కార్యదర్శి సూర శ్రీను.మండల కాంగ్రెస్ నాయకులు పంజరబోయిన శ్రీను షాజహాన్ రాంప్రసాద్. బుర్ర జోగయ్య. గోని శోభన్ బాబు. కాంతా చారి. యూత్ కాంగ్రెస్ నాయకులు బెజ్జం మధుకర్. కురింద కళ్యాణ్. వెంకటేష్. తవ్వల చంద్రమౌళి. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..



నడికుడా ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండల కేంద్రానికి చెందిన దుప్పటి బాబు మృతిచెందగా నేడు వారి కుటుంబ సభ్యులను కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ. వారి వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

పెద్దవంగర, ఏప్రిల్ 5: (సూర్య న్యూస్)పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన మనం న్యూస్ రిపోర్టర్ కందుల శ్రీశైలం తండ్రి సోమయ్య (70 సంవత్సరాలు) అనారోగ్యంతో శనివారం సాయంత్రం మరణించడం జరిగింది.

## డాక్టరేట్ పొందిన వాంకుడోత్ గోపీనాథ్ ను సన్మానించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ కు డాక్టర్ రేట్ పట్టా వచ్చిన సందర్భంగా శనివారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాల నాయక్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి.లి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్. నాగెల్లి వీరస్వామి. పంజరబోయిన శ్రీను. డ్రైవర్ సాంబయ్య.యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము. షాజహాన్. తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పురం లో డాక్టర్ భీమ గాని లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరం





గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్(సూర్య): గూడూరు మండలంలోని అయోధ్య పురం గ్రామం లో కీర్తిశేషులు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం కుమారులు హన్మకొండ బంధన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బంధన్ హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ గూడూరు మండల ప్రజలకు వైద్య రంగం లో ఎనలేని సేవలు అందించారు అని వారి జ్ఞాపకార్థంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు సుమారు 50 వేల రూపాయల విలువైన మందులు పంపిణీ చేసినట్లు హాస్పిటల్ డైరక్టర్ డాక్టర్ త్రినాథ్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్, డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ నవీన్ డాక్టర్ గౌతం డాక్టర్ మౌన డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ కీర్తి వైద్యులు పాల్గొన్నారు ఈ వైద్య శిబిరంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి గూడూరు మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, గుండెబోయిన మల్లేష్ లు పాల్గొని గూడూరు మండల ప్రజలకు డాక్టర్ లక్ష్మీనారాయణ గారు చేసిన వైద్య సేవలను గుర్తు చేశారు.

## ప్రజలలో భారత రాజ్యాంగంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి



### బామ్ సేఫ్ రాష్ట్ర ఇంచార్జ్ నల్ల శ్రీధర్

గూడూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని సరయు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బామ్ సేఫ్ ఒకరోజు క్యాడర్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బామ్ సేఫ్ రాష్ట్ర ఇన్చార్జ్ నల్ల శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలలో భారత రాజ్యాంగంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని బామ్ సేఫ్ ఎల్లప్పుడు భారత రాజ్యాంగం రాజ్యాంగ వాదం పట్ల పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉంటుందని అసలైన ప్రజాస్వామ్యం అంటే అర్థం సామాజిక ప్రజాస్వామ్యమని భావితరాల ప్రజలు పూలే అంబేద్కర్ ఆశయాల సిద్ధాంతాలతో పయనించాలని పిలుపునిచ్చారు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించినరిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న కొంతమంది మేధావి వర్గం వారి వర్ధంతిలు జయంతులు కార్యక్రమాలకు మాత్రమే హాజరవుతున్నారని కానీ వారి ఆశలను మాత్రం అమలు చేయలేకపోతున్నారని.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో బామ్ సేఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు. కొండ పెద్దన్న. రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ బోడ లక్ష్మణ్ భూక్య వీరన్న. సోమ్లా రహీం పాషా హైమద్ . ఉద్యోగస్తులు. చీరభిక్షపతి అయిలబోయిన వీరయ్య లక్ష్మయ్య కృష్ణమూర్తి గోపీనాథ్ విరన్న వివేకానంద సత్యనారాయణ. రామచందర్. గోపి. ఎడ్ల రమేష్ కిషన్ ముత్యం వెంకన్న నూకల సురేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తండా వాసులు సురక్షితమైన నీరు తాగడానికి ప్లాంట్ దోహదపడుతుంది

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జాటోతుహుస్సేన్ నాయక్.



నెల్లికుదురుఏప్రిల్ 5 మేజర్ న్యూస్(సూర్య) తండావాసులు సురక్షితమైన నీరు తాగడానికి ఈ ప్లాంట్ దోహదపడుతుందనిజాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని రత్తిరాంతండాలో శుక్రవారం సాయంత్రం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ చొరవతో కెనరా బ్యాంక్ సహకారంతో సిఎస్ఆర్ నిధులతోరాత్తిరాంతండా గ్రామపంచాయతీ ఆవరణంలో నూతన వాటర్ ప్లాంట్ ని జాటోతుహుస్సేన్ నాయక్ ప్రారంభించారు.గ్రామాలలో పట్టణాలలో సురక్షితమైన నీరు తాగుతూ ఆరోగ్యంగాఉన్నారని, తండాలలోసురక్షితమైన నీరు లేకఇబ్బంది పడుతున్న తండావాసులు ఈ ప్లాంట్ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకన్న,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులుఅశోక్ రెడ్డి,మండల అధ్యక్షులు చందురాజు,మాజీ ఎంపిటిసి మదన్ లాల్, మండల నాయకులుతోట రమేష్,యాకిరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

### కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి




భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని గొల్లపల్లి, ముస్తఫాపూర్, వీరభద్ర నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రలో పాల్గొన్నారు. ముందుగా కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి వ్యక్తిపై ఉందన్నారు. అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తున్నామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కొలిపాక సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని సెల్ టవర్ ఎక్కిన భర్త

భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):అలిగి పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగి కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన ఓ భర్త సెల్ టవర్ ఎక్కాడు. ఈ సంఘటన మండలంలోని రత్నగిరి గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. రత్నగిరి గ్రామానికి చెందిన అంబీర్ స్వామి సుజాత వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. మద్యానికి బానిసైన స్వామి భార్యతో నెలరోజుల క్రిందట గొడవ జరగడంతో సుజాత పిల్లలతో సహా పుట్టింటికి వెళ్ళిపోయింది. ఇటీవల అత్తారింటికెళ్లి భార్యను కాపురానికి రమ్మని స్వామి పిలిచాడు. రానని చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి లోనైనా స్వామి శనివారం సాయంత్రం మద్యం సేవించి సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు రెండు గంటల తర్వాత టవర్ దిగి వచ్చాడు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రమాద బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ.



కురవి ఏప్రిల్5,మేజర్ న్యూస్ (సూర్య):ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన కారం వినోద్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ధరణి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, గార్లపాటి వెంకట రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వినతిపత్రం అందజేత



కురవి ఏప్రిల్5,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ కు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురవి మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులు పై చదువుల నిమిత్తం ఖమ్మం ,మహబూబాబాద్ కు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు.. గ్రంధాలయ భవనాన్ని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని, ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు మనోజ్,మహేష్, వినోద్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వల్మిడి శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు



**నేడు సీతారాముల కళ్యాణ మహోత్సవం హాజరుకానున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

పాలకుర్తి ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య):శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పాలకుర్తి మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ఈవో మోహన్ బాబు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లను వర్ధన్నపేట ఏసిపి అంబడి నర్సయ్య పరిశీలించారు.శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరుకానున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సీతారాములను దర్శించుకునేందుకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు సుందరచార్యులు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ మరియు అన్ని విభాగాల అధికారులు ఉన్నారు.

# ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు









ధర్మసాగర్ ఏప్రిల్ 5( మేజర్ న్యూస్)ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మలకపల్లి లో ఎస్సీ సెల్ నాయకుడు మంద.ఆరోగ్యం, కేతనపల్లిలో టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కురుసపల్లి రమేష్ ఆధ్వర్యంలో, పెద్దపెండ్యాల గ్రామంలో రాజారపు యాదగిరి ఆధ్వర్యంలో, ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ

బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో ఏప్రిల్ 5న 1908 జగ్జీవన్ రామ్ గారు జన్మించారు ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి.ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారు పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్నారు అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ గారు వివక్షను ఎదుర్కొన్నారు ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హమండ్ కమిషన్ ముందు వాదన వినిపించారు .రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి తర్వాత కమ్యూనికేషన్. రైల్వే. రవాణా. ఆహార .వ్యవసాయ .రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి . 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారు దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చూరుగా పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు ఈరోజు బాబు జగ్జీవన్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు రాజకీయ నేతలు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు గంగారం శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు, గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చాడ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, రొండి రాజు మాజీ ఎంపిటిసి, బొడ్డు శోభా సోమయ్య మాజీ ఎంపిటిసి, కూనూర్ రాజు మాజీ సర్పంచ్, బొడ్డు ప్రదీప్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాచర్ల రవీందర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, శ్రీరాముల విజయ్ బిజెపి మండల నాయకులు,జాలిగాపు దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు రమణాకర్ బి ఆర్ ఎస్ మండల నాయకులు, యం డి శంషుద్దీన్ ,ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు, మాచర్ల బాబు , వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు,పుట్ట ప్రశాంత్, చిలుక రాజు, బొడ్డు ప్రణయ్, కొట్టే ప్రణయ్ భాస్కర్, గొల్లపెల్లి అనిల్, బొడ్డు రఘు ప్రసాద్, బొడ్డు శ్రావణ్ కుమార్, కొట్టే శంకర్, బొక్క ప్రేమ్, నక్క ప్రవీణ్, నక్క శ్రీను, రిపిక మహేష్, ఇసంపెల్లి సంజీవ, మాచర్ల శీను, మునిగాల శ్రీను, మాచర్ల బాబు, చిలుక అభిలాష్, గంగారపు ప్రదీప్ కుమార్,మాచర్ల పౌలు, మునిగాల కరియప్ప, కొట్టే సంజీవ తదితరులు పాల్గొన్నారు...